గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 26-10-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-10-26 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-10-27 | 2021-10-28 | 2021-10-29 | 2021-10-30 | 2021-10-31 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 3.0 | 4.0 | 10.0 | 12.0 | 11.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.5 | 30.9 | 31.4 | 30.9 | 30.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.1 | 22.2 | 22.2 | 22.2 | 21.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 82 | 82 | 82 | 83 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 57 | 63 | 64 | 70 | 63 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 8.0 | 8.0 | 8.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 20 | 30 | 360 | 40 | 40 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 6 | 6 | 8 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగ కోతలు చేపట్టే రైతులు పంట పక్వ దశ గమనించి 70-80 శాతం మొక్కల ఆకులు, కొమ్మలు పసుపు వర్ణంగా మారి కాయ డొల్ల లోపలి బాగం నలుపుగా మారినపుడు కోయాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

Weather conditions are favourable for late leaf spot in groundnut. Spray hexaconazole @ 2 ml./L of water.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరిలో గింజ రంగు మారి నల్లనొక్కు తెగులు ఆశించే అవకాశం వుంది. వర్షం ఆగిన వెంటనే నివారణగా ప్రొపికొనజోల్ (టిల్ట్) 1 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి వెన్నులు తడిసేలా పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణంలో వరిలో సుడిదోమ ఆశించే అవకాశం వుంది. నివారణకు బుప్రొఫెజిన్ @ 1.5 మి.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ @ 2 మి.లీ. (లేక) డైనోటేఫ్యూరాన్ @ 2.5 మి.లీ./లీ. (లేక) ఐసోప్రోథయోలిన్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. దోమ తీవ్రత అధికంగా ఉంటె పైమెట్రోజిన్ @ 0.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |
| వేరుశనగ | • వర్షంలో బాగా తడిచిన కాయలపై మిథైల్ యుజినాల్ 0.5 – 1.0 శాతం ద్రావణాన్ని వేరుశనగ కాయలపై పిచికారి చేసుకొని ఆఫ్లోటాక్సిన్ శిలీంద్రం ఆశించకుండా బాగా ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. /లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసు కుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం టమోటా పంటలో ఆకు మాడు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ప్రొపికోనజోల్ 1 మి.లీ. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) మాంకోజెబ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ ౦.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణం వంగలో కాయ మరియు కొమ్మ తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను త్రుంచి, తీసి నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి. లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |